సరదా సంక్రాంతి

సంక్రాంతి పండుగ అంటేనే సరదా. ఈ పండుగ పల్లెల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పట్టణాల్లో ధ్వని కాలుష్యం మధ్య పెరిగిన యువతకు పల్లె సంప్రదాయం కట్టిపడేస్తాయి. సంక్రాంతికి తమ సొంత గ్రామాలకు చేరుకుని పండుగను సరదాగా ఆస్వాదించారు. దెందులూరు మండలం కొవ్వలిలో కనిపించిన సంక్రాంతి సరదా చిత్రాలు ఇవి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు


దెందులూరు మండలం కొవ్వలిలో బంతిపూలతో ముగ్గు వేస్తున్న మహిళలు


సరదాగా గంగిరెద్దుతో


దెందులూరులో పొంగలి వండుతున్న మహిళలు


గోదాదేవి వేషధారణలో చిన్నారులు

ఘనంగా భోగి వేడుకలు


భోగిమంటలు వేస్తున్న దృశ్యం

పెదవేగి : మండలంలో శనివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే గ్రామాల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. రేగు పళ్లు సూర్యునికి ప్రతీక అని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించాక చిన్నారులకు భోగిపళ్లు పోస్తే దీర్ఘాయుషు, సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని శ్రీరాట్నాలమ్మ దేవస్థానం అర్చకుడు పావులూరి వీరవెంకట రమాసత్యానారాయణశర్మ తెలిపారు.

పీహెచ్‌సీలో సంక్రాంతి సంబరాలు


పూళ్లలో భోగి మంట వేస్తున్న దృశ్యం

భీమడోలు : పూళ్ల పీహెచ్‌సీ వద్ద శుక్రవారం రాత్రి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పూళ్ల పీహెచ్‌సీ పరిధిలోని సచివాలయాల్లో పని చేసే మహిళలు, ఉద్యోగులంతా ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు బి.లీలా ప్రసాద్, కల్యాణిమహేశ్వరీల ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, ఉద్యోగులు సంక్రాంతి సందడి చేశారు. పీహెచ్‌సీ ప్రాంగణంలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అనంతరం రాత్రి భోగి మంటలు వేసారు. కార్యక్రమంలో సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్, ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి హరి బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

[illegible]

షెడ్యూలు ఆస్తివివరం

[illegible]

ఇట్లు

15.1.2023 భీమడోలు

శిరిగినీడి విజయకృష్ణ Addl.P.P అడ్వకేట్, తాడేపల్లిగూడెం

వైభవంగా గోదాదేవి కల్యాణం


భీమడోలులో గోదాదేవి కల్యాణంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

భీమడోలు : భీమడోలులోని శ్రీభూనీల సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు సుతాపల్లి ప్రసాద్, ఈవో ఎం.రాధల ఆధ్వర్యంలో స్వామి వార్లకు విశేష అభిషేకాలు చేశారు. అర్చక బృందం బృందావన పవన్, మణికంఠ కల్యాణ తంతును జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

సంస్కృతికి ప్రతీక సంక్రాంతి


కొవ్వలిలో భోగి వేడుకలో హరిదాసుకు కానుకలు ఇస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు : పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని దెందులూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొఠారు అబ్బాయ్యచౌదరి అన్నారు. శనివారం తెల్లవారుజామున కొవ్వలి ఉన్నత పాఠశాలలో భోగి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు అతిథిగా సినీనటుడు శివారెడ్డి విచ్చేశారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, సినీ నటుడు శివారెడ్డికి సాంప్రదాయం ప్రతిబింబించేలా ఎడ్లబండిపై స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భోగి మంటలను వెలిగించి భోగి వేడుకలు ప్రారంభించారు. హరిదాసునుకి ఎమ్మెల్యే కానుకలు అందించారు. సినీ నటుడు శివారెడ్డి, తపన ఫౌండేషన్‌చైర్మన్ గారపాటి చౌదరి మాట్లాడుతూ పండుగలను ప్రతి ఒక్కరూ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సంస్కృతిని గౌరవిస్తూ అభివృద్ధి పరిచేలా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంటేటి మధులతా గంగాధర్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, కొవ్వలి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం జీఎస్ఎన్ ఎల్‌వీ శర్మ, గ్రామదీప్ ప్రోత్సాహకురాలు వెలమాటి మనోహరి, గ్రామ కమిటీ అధ్యక్షులు కాటి సుధాకర్, పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

దెందులూరులో...

దెందులూరులో 9వ వార్డు సెంటరులో శనివారం బీఆర్‌డీ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి సూకరాజు, డైరెక్టర్ సత్యనారాయణ, నర్సింగ్ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. పూర్వకాలంలో వాడిన అన్ని వస్తువులను స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

వ్యక్తిపై దాడి

దెందులూరు : దెందులూరు – అలుగులగూడెం రైల్వేట్రాక్ సమీపంలో ఉన్న పొలంలో శుక్రవారం జరిగిన ఘర్షణలో రైతుకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై ఐ.వీర్రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గంగన్నగూడెం గ్రామానికి చెందిన మట్టా శివయ్య పొలంలో పనిచేస్తుండగా దెందులూరు గ్రామానికి చెందిన మరో ఇద్దరు నీటిసరఫరా, డబ్బు లావాదేవీల నేపథ్యంలో ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో దెందులూరు గ్రామానికి చెందిన ప్రభ, అతని అనుచరులు పారా, కత్తితో రైతు శివయ్యపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన శివయ్యను చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.



జోరుగా కోడి పందేలు


గుండుగొలను బ్రాహ్మణచెర్వుల వద్ద ఫ్లడ్‌లైట్ల వెలుతురులో కోడి పందేల జోరు


జానంపేటలో కోడిపందేలు నిర్వహిస్తున్న దృశ్యం


గణపవరంలో కొట్లాడుకుంటున్న కోడి పుంజులు

భీమడోలు : మండలంలో కోడి పందేలు శనివారం జోరుగా సాగాయి. పోలీస్ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఫ్లడ్‌లైట్ల వెలుతురులో కోడిపందేలు ఉత్సాహంగా జరిగాయి. భీమడోలు, గుండుగొలను, పూళ్ల, కురెళ్లగూడెం, అంబర్‌పేట, పోలసానిపల్లి, వడ్లపట్ల, కొల్లేరు గ్రామాల్లో కోడి పందేలు యథేచ్ఛగా నిర్వహించారు. గుండుగొలనులోని బ్రాహ్మణ చెర్వు వద్ద భారీ శిబిరం ఏర్పాటు చేసి కోడి పందేలు జరిపారు. గ్రామంలోని రత్నాపురం రోడ్డుకు వెళ్లే దారిలో సైతం కోడి పందేలు నిర్వహిస్తున్నారు. కోడిపందేలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

గణపవరం: కోడిపందాల కట్టడికి పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా పందేలు మాత్రం మామూలుగానే జరిగాయి. ఏటా మాదిరిగానే భోగిరోజున ఉదయం పదిగంటల సమయంలో ఎక్కడి కక్కడ కోడిపందేలు ప్రారంభించారు. గణపవరం మండలంలో పెద్ద, చిన్నా చితకా ఏడెనిమిది బరులు నిర్వహించి పందేలు జరిపారు. పిప్పర, మొయ్యేరు, కాశిపాడు, చిలకంపాడు, గోపవరం, సరిపల్లె, గణపవరం తదితర గ్రామాల్లో కోడి పందేలు జోరుగా సాగాయి.

పెదవేగి : మండలంలోని కూచింపూడి, జానంపేట, విజయరాయి, కవ్వగుంట, లక్ష్మీపురం, పెదవేగి, వేగివాడ గ్రామాల్లో కోడి పందేలు జోరుగా సాగాయి. ఎమ్మెల్యే కొఠారు అబ్బాయ్యచౌదరి, ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు కొండలరావుపాలెంలో జరిగిన పందేల్లో పాల్గొన్నారు. కొండలరావుపాలెంలో ఏర్పాటుచేసిన బరిలో సినీ నటులు మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి, ఇతర గాయకులు పాల్గొని సందడి చేశారు. ఈ కోడిపందేల్లో తెలంగాణా ఇతర ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో సాంప్రదాయ పద్ధతిలో జరిగే కోడి పందేలను తిలకించడానికి విచ్చేశారు.

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నారాయణపురంలో కోడిపందేలు జోరుగా సాగాయి. నారాయణపురం – గణపవరం రహదారిలో పాతూరి శ్రీనివాసరాజు నిర్వహించిన బరికి మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు విచ్చేసి సరదాగా కాసేపు ఈ పందేలలో పాల్గొన్నారు. నారాయణపపురంలో మొత్తం మూడు బరుల్లో కోడిపందేలు నిర్వహించారు. బాదంపూడి, చిన్నవెల్లమిల్లి, గొల్లగూడెం, కైకరం, ఎ.గోకవరంలలో కోడిపందేలు జరిపారు.







నేత్రపర్వం.. ఆకాశ జ్యోతి దర్శనం


విశేష అలంకరణలో బాల అయ్యప్ప స్వామి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక దొండపాడు బాల అయ్యప్ప క్షేత్రంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు అయ్యప్ప స్వామికి 11 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అనంతరం స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. 108 రకాల స్వీట్లు, పండ్లు, ఫలహారాలతో స్వామి వారికి మహానివేదన చేశారు. సాయంత్రం 6.30 గంటలకు శబరిమలైలో జ్యోతి దర్శన సమయంలో బాల అయ్యప్ప క్షేత్రంలో ప్రతిష్ఠితమైన పావన పదునెట్టాంబడికి అఖండ కర్పూర జ్యోతి నీరాజనం, బాల అయ్యప్ప స్వామి దివ్యదర్శనం, ఆకాశ జ్యోతి దర్శన కార్యక్రమాలు నేత్రపర్వంగా నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు నగరానికి చెందిన నాట్యాచార్యుడు డి.హేమసుందర్ శిష్యులచే కూచిపూడి, జానపద నృత్యాల ప్రదర్శన చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న ఆలయం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆలయ అర్చకులు రొంపిచర్ల వెంకట రఘు ప్రత్యేక పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు గుమ్మడిదల సీతారామయ్య గురుస్వామి, నిర్వహణ కమిటీ సభ్యులు బొళ్ల సత్యానారాయణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



సండే క్లాసిఫైడ్స్



Education

■ దివ్యాంగులకు & పేదవారికి సమర్థనం ట్రస్ట్, గుంటూరు నందు ఉచిత వసతి, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, BPO స్కిల్స్ నందు శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 6364867800, 9985800794 [G-5909]

Real Estate

PLOT FOR SALE

■ జంగారెడ్డి గూడెం, త్రివేణి కాలేజీ & హైస్కూల్ దగ్గర్లో, ఇండ్ల మధ్య ఓపెన్ ప్లాట్లు, 612 గజాలు అమ్మబడును. ✆ 62812 83808, 81433 64567 [B-786706]

■ 355 Sq.yds East Face Road Open Plot at NGO's Colony, Near Rly. Station Kaikalur, Direct Party. No Brokers. Ph : 98488 06699 [V- 1695]

■ చింతలపూడి మండలం ప్రగడవరంలో 75 సెంట్లు భూమిలో 3 షెడ్లు దాంట్లో మేతఆడే మిషనరీతో అమ్మబడును. ఫోన్: 99487 82842, 77804 34363 [V-1700]

■ కేవలం 7 లక్షలకే 25 సెంట్ల భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్ రిజి. 10 సం॥ తరువాత అధిక ఫలసాయం. మీ పిల్లల భవిష్యత్తుకు లాభదాయకమైన పెట్టుబడి. భవిష్యత్ ఆర్థిక అవసరాలకు భరోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. వాయిదా పద్ధతి కలదు ✆ 96031 84207, 96661 66407 [B-2260]

FLAT FOR SALE

■ శ్రీ సాయితేజ రెసిడెన్సీ నందు 3BHK (1550 చ॥ అ॥) తూర్పుఫేస్ ఫ్లాట్స్ ఏలూరు సత్రంపాడు పంచాయతీ ఆఫీసు ఎదురుగా గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 43 లక్షలు మాత్రమే. ✆ 92464 11088 [B-790]

■ తణుకు, NHకు దగ్గరల్లో సాయిశ్వేత హాస్పిటల్ రోడ్‌లో నల్లా సూర్యనారాయణ లేఅవుట్‌లో, నిర్మాణంలో వున్న 2 BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మబడును ✆ 94921 40007, 81068 66778 [B-757]

■ కొవ్వూరు సత్యవతినగర్‌లో కుబేరా ఎన్‌క్లేవ్ నందు 3BHK ప్రీమియం ఫ్లాట్స్ N/F రెడీ టు ఆక్యుపై లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకము. సంప్ర॥ 9143945678, 9490159505. [C-781279]

■ Eluru: Manchem Apparao Nagar Beside Palagudem. 2BHK 2nd & 3rd Floor west facing (1005 Sft) and 1st, 2nd & 3rd Floor east (971 sft) facing Flats are for sale. Ph: 8340512162 [H-792775]

LAND FOR SALE

■ హైదరాబాద్‌లోని మహేశ్వరం, మన్‌సాన్‌పల్లి, నాగారం, తుమ్మలూర్, దుబ్బచర్ల, శ్రీశైలం హైవేలోని భూములు & రీసేల్ ప్లాట్లు కొనబడును. సంప్ర: ✆ 99665 21191 [B-786659]

రొయ్యల చెరువు అమ్మబడును.

■ నిడమర్రు మండలం, పెదనింద్రకొలను గ్రామంలో, అన్ని వసతులు వున్న 13.5 ఎకరాల రొయ్యల చెరువు అమ్మకం. సంప్ర: 9989999599 [P-1213269]

LEASE

■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228. [HA-3268]

HOUSE FOR SALE

■ ఏలూరు చోదిమెళ్ళ 150 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ పూర్తివాస్తు, సిమెంటురోడ్లు, క్లియర్ టైటిల్‌తో Individual House Ready to Occupy. Cont: 95535 11126 [G-1024]

■ తణుకు ఇరగవరం రోడ్ కొమరవరం, దినకర స్పిన్నింగ్‌మిల్ ఎదురుగా వాసవీనగర్‌లో 100, 110, 120, 150, 202 చ॥గ॥లలో ఉన్న గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. ఫోన్: 98855 00118, 98664 38104 [V-1701]

BUILDING CONSTRUCTION

■ మీ భవనాలను మేం నిర్మిస్తాం. పూర్తి నాణ్యతతో, అన్ని వసతులతో నిర్మిస్తాం. 2/3 బెడ్ రూం హౌస్ : రూ. 24–30 లక్షలు / 4 బెడ్ రూం డూప్లెక్స్ : రూ.30–35 లక్షలు. హర్ష ఇంజనీర్స్ & బిల్డర్స్. ఫోన్: 98481 26426, 83281 00912 [V-1699]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంక్సులో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5488]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786658]

Wanted

WANTED

■ ప్రముఖ ఏలూరు Z ల్యాబ్ నందు పనిచేయుటకు శాంపిల్ కలెక్షన్ బాయ్స్ & టెక్నీషియన్స్, Q: DMLT, B.Sc MLT & M.Sc బయోకెమిస్ట్రీ సీనియర్స్ కావలెను. సంప్ర: 9133332189, 7399919919 [P-1117276]

■ Male బెడ్‌రిడెన్ పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం కలిగిన కేర్ టేకర్స్ / కాంపౌండర్ పాస్‌పోర్ట్ కలిగినవారు సింగపూర్‌కి కావలెను. నెలకి Sal: 25K ✆ 78158 35561, 90322 56909 [B-798]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10–15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776041]

■ శ్రీహర్ష ఓల్డేజ్ హోమ్ YSR సర్కిల్ వద్ద, విజయవాడ, Rmp లు, నర్సులు, ఆయాలు, వంట మనిషి కావలెను. వయసు 20 నుండి 50సం. ఫోన్ : 9652423559 / 7093911010 / 9573000987. [HA-760]





గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.